News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :64 | ఖమ్మం | సోమవారం, ఏప్రిల్ 22, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# సింహాలు కాదు.. పందికొక్కులు!





- వైసీపీపై పవన్ ఫైర్
- చిరంజీవిని ఏమైనా అంటే ఊరుకోను.. ఆయన అజాతశత్రువు
- సీఎం రమేశ్, పంచకర్లను గెలిపించాలని పిలుపిస్తే మీకేంటి బాధ?
- జనసేనకు విరాళమివ్వాలని రామ్‌చరణ్‌కు చెబితే రాజకీయమా?
- ముగ్గురు పెళ్లాలంటావేంటి మూరు?డా
- భారతిని నీ పెళ్లామంటే నీకు కోపం రాదా?
- ఒకప్పుడు చంద్రబాబు సాఫ్ట్
- జైలుకు వెళ్లి వచ్చాక చాలా మార్పు
- దుర్మార్గులపై ఇక కఠినంగా ఉంటారు
- ఆయనకు నేను తోడు: పవన్
- జగన్ గొడుగు కిందకు వెళ్లిన వారంతా రౌడీలే
- ఇక మీ రౌడీయిజం ఆపండి.. ఎర్రి గొర్రి వేషాలు వేస్తే తాటతీస్తాం
- సజ్జలా.. నువ్వు, జగన్ పద్ధతులు మార్చుకోండి
- లేదంటే మేమొచ్చాక మోకాళ్లపై దేకిస్తా.. జనసేనాని హెచ్చరిక

సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన అన్న చిరంజీవిని ఏమైనా అంటే ఊరుకోనని స్పష్టం చేశారు. ఆదివారం రాత్రి పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం, భీమవరంలలో జరిగిన ఎన్నికల సభల్లో ఆయన ప్రసంగించారు. ఎన్డీయే అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. 'సజ్జల పులివెందుల నుంచి వచ్చారో.. ఫ్యాక్షన్ నేపథ్యం నుంచి వచ్చారో తెలియదు, సింహం సింగిల్‌గా వస్తుందంటాడు.. కానీ రాష్ట్రాన్ని దోచుకున్న పందుకొక్కల సమూహం మీది. మీ అందరికీ డబ్బులు, అధికారం, అహంకారం ఎక్కువయ్యాయి. సజ్జలను హెచ్చరిస్తున్నా.. మా అన్న చిరంజీవి అజాత శత్రువు.. ఆయన జోలికి గానీ, శెట్టి బలిజ, కాపు, ఎస్సీ, ఎస్టీ.. ఇలా ఏ సామాజికవర్గం జోలికి గానీ వచ్చినా ఊరుకోను. చిరంజీవి జనసేనకు రూ. 5 కోట్లు ఇచ్చి, ఆయన కుమారుడు రామ్‌చరణ్‌ను కూడా విరాళం ఇవ్వమని చెప్పినందుకు రాజకీయం చేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న సీఎం రమేశ్ (అనకాపల్లి లోక్‌సభ), పంచకర్ల రమేశ్‌బాబు (పెందుర్తి)ను గెలిపించాలని సోషల్ మీడియా వేదికగా చిరంజీవి చెబితే.. సజ్జలా నీకెందుకంత బాధ? ఒక్కసారి అద్దాల్లో మీ ముఖాలు చూసుకోండి. సింహాల్లా కాదు.. గుంటనక్కల్లా ఉన్నారు. మీరు కలుగుల్లో

వివరాలు 2లో..



# కాంగ్రెస్‌ను గెలిపిస్తే మూసీ ప్రక్షాళన

- యాదాద్రిని యాదగిరి గుట్టగా మారుస్తాం
- కోడ్ ముగిశాక భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం
- నాతోపాటు వెంకట్‌రెడ్డికే సీఎం అయ్యే అర్హత ఉంది
- లోక్‌సభ ఎన్నికల్లో మోదీ, కేడీకి బుద్ధి చెప్పాలి
- భువనగిరి సభలో సీఎం రేవంత్‌రెడ్డి

## ఎస్ఎల్‌బీసీ, బస్వాపూర్ ప్రాజెక్ట్ సహా సాగునీటి ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం

సీకే న్యూస్ హైదరాబాద్ : ఉమ్మడి జిల్లాలోని రెండు ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నదుల్లో ఒకటిగా ఉన్న మూసీ నదిని రూ.60 వేల కోట్లతో ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం రాత్రి భువనగిరిలో రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో సీఎం మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి డబుల్ ఇంజన్ లాంటివారని, ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపిస్తే త్రిపుల్ ఇంజన్‌లా భువనగిరి అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వివక్షకు గురైన ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తామని, అసంపూర్తిగా ఉన్న బస్వాపూర్ ప్రాజెక్టుకు రూ.400కోట్లు కేటాయించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో భూనిర్వాసితులకు పరిహారం అందజేసి మిగులు పనులు పూర్తిచేసి ప్రాజెక్టును వినియోగంలోకి తెస్తామన్నారు. గంధమల్ల ప్రాజెక్టును పూర్తిచేస్తామని, మూడు అసెంబ్లీ నియోజకవర్గాల రైతులకు సాగు నీరందించే ధర్మారెడ్డి, బునాదిగాని, మూసీ కాల్వల పనులను పూర్తిచేస్తామన్నారు. యాదాద్రిని యాదగిరిగుట్టగా మారుస్తూ భక్తులకు అవసరమైన వసతులను ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కల్పిస్తామన్నారు. యాదగిరి లక్ష్మీనర్సింహ స్వామి ఆనగా చెబుతున్నా ఆగస్టు 15వ తేదీలోపు రైతుల రూ. 2లక్షల రుణమాఫీ పూర్తిచేస్తానని వాగ్దానం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోపే ఐదు గ్యారెంటీలను అమలు

వివరాలు 2లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతుల్లేవు



సీకే న్యూస్ హైదరాబాద్ : అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ఉంచిన వడ్లన్నీ తడిసిపోయాయి.. తడిసిన వడ్లన్నీ కొనాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వీర్లపల్లి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బండి సంజయ్.. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని మండిపడ్డారు.ఎమ్మెల్సీ కంటే తక్కువ

వివరాలు 2లో..

## ప్రేక్షకులపైకి దూసుకెళ్లిన రేస్ కారు.. ఏడుగురు మృతి



సీకే న్యూస్ హైదరాబాద్ :ఆదివారం(ఏప్రిల్ 21) శ్రీలంకలోని ఉవా ప్రావిన్స్‌లో జరిగిన మోటార్ కార్ రేసింగ్ ఈవెంట్‌లో విషాదం చోటుచేసుకుంది. రేసింగ్‌లో పాల్గొన్న కారు ట్రాక్ నుండి అదుపుతప్పి ప్రేక్షకులపైకి దూసుకెళ్లడంతో ఏడుగురు ప్రాణాలు

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి బాధ్యతాయుతంగా మాట్లాడాలి



- ఎన్నికల వేళ ఏమైనా మాట్లాడతామంటే సరికాదన్న రఘునందన్ రావు
- తెలంగాణకు హాని చేసేవాళ్లను ఉపేక్షించబోమని స్పష్టీకరణ
- తానేం మాట్లాడుతున్నాడో రేవంత్ రెడ్డికి అర్థం కావడంలేదని విమర్శలు

సీకే న్యూస్ హైదరాబాద్ :ఎన్నికల వేళ ఏమైనా మాట్లాడతామంటే సరికాదని బీజేపీ నేత రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. తెలంగాణకు హాని

వివరాలు 2లో..

## జగన్ కంటే కుంభకర్ణుడు నయం



- కర్నూలులో షర్మిల ఎన్నికల ప్రచారం
- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని బీజేపీ మోసం చేసిందన్న షర్మిల
- ఏపీలో వైసీపీ కూడా నిరుద్యోగులను మోసం చేసిందని ఆగ్రహం
- ఎన్నికల ముందు దగా డీఎస్సీ ప్రకటించారని విమర్శలు

సీకే న్యూస్ హైదరాబాద్ : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలు జిల్లాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా వైసీపీ, బీజేపీలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి బీజేపీ మోసం చేసిందని అన్నారు. ఆ లెక్కన ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు రావాలి కదా... వచ్చాయా? అని ప్రశ్నించారు. ఏపీలో కనీసం లక్ష ఉద్యోగాలు కూడా రాలేదని తెలిపారు.

వివరాలు 2లో..

## లోకేశ్.. ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటావు?

- లోకేశ్ కు వైసీపీ నేత విజయసాయి రెడ్డి ప్రశ్న
- నీకు సంస్కారం నేర్పించలేకపోయిన స్టాన్ ఫోర్డ్ ప్రొఫెసర్లు తలదించుకోవాలి..
- నారా లోకేశ్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత

సీకే న్యూస్ హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ పై హత్యాయత్నం చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని, జగన్ ను హత్య చేయడానికి పదునైన రాయితో కొట్టినట్లు చెప్పాడని వైసీపీ నేత విజయసాయి రెడ్డి చెప్పారు. ఇప్పుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ముఖం ఎక్కడ పెట్టుకుంటాడని ప్రశ్నించారు. జగన్ పై దాడి జరిగిన తర్వాత లోకేశ్ వ్యంగ్యంగా చేసిన ట్వీట్ ను ప్రస్తావిస్తూ విజయసాయి రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'లోకేశ్ నీకు మెదడులో చిప్ లేదని అందరికీ తెలుసు. పశువుకంటే హీనంగా దిగజారిన నీకు సంస్కారం నేర్పించలేనందుకు చదువు చెప్పిన టీచర్లు, స్టాన్ ఫోర్డ్ వర్సిటీ ప్రొఫెసర్లు సిగ్గుతో తలదించుకోవాలి. జగన్ ను తాకిన రాయి ఎక్కడి నుంచి వచ్చిందో నీకు తెలుసు. దాడి చేయించింది విజయవాడ సెంట్రల్ టీడీపీ ముఖ్యులే' అని విజయసాయి రెడ్డి ట్వీట్ చేశారు.



## కూటమికి చిరంజీవి మద్దతు ఇవ్వడంపై సజ్జల స్పందన

- ఏపీలో మూడు పార్టీలు కలవడం శుభ పరిణామం అన్న చిరంజీవి
- కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపు
- కూటమికి చిరంజీవి మద్దతుపై తామేమీ ఆశ్చర్యపోవడం లేదన్న సజ్జల
- చిరంజీవే కాదు... ఇంకెవరు వచ్చినా తమకేమీ నష్టం లేదని స్పష్టీకరణ

వివరాలు 2లో..



# జగన్ కంటే కుంభకర్ణుడు నయం

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ సంగతి అలా ఉంటే, ఏపీలో వైసీపీ కూడా అలాగే నిరుద్యోగులను మోసం చేస్తోందని మండిపడ్డారు. ప్రతి ఏడాది సంక్రాంతి ఎలా వస్తుందో, జాబ్ క్యాలెండర్ కూడా అలాగే వస్తుందని జగన్ మోహన్ రెడ్డి చెప్పారని షర్మిల వెల్లడించారు. రాష్ట్రంలో 2.30 లక్షలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి... నేను అధికారంలోకి వచ్చాక అవన్నీ భర్తీ చేస్తాను అని జగన్ గత ఎన్నికల సమయంలో చెప్పారని వివరించారు. ఐదేళ్లయినా గానీ ఆ రెండు లక్షల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ కాలేదని, మరి జగన్ ను ఎందుకు ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నట్టు అని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు నమ్మి ఓటేస్తే ఒక్క మాటైనా నిలబెట్టుకున్నారా? అని నిలదీశారు.

రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, ఈ ఐదేళ్లు ఎందుకు డీఎస్సీ వేయలేదని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ప్రకటిస్తామని చెప్పిన జగన్ ఎన్నికలకు రెండు నెలల ముందు 6 వేల పోస్టులతో దగా డీఎస్సీ ప్రకటించారని షర్మిల మండిపడ్డారు. ఎన్నికల సమయంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే... వీళ్లకు పరీక్షలు ఎప్పుడు జరగాలి, వీళ్లకు ఉద్యోగాలు ఎప్పుడు రావాలి? ఇది అయ్యేదా, చచ్చేదా? అని వ్యాఖ్యానించారు.

"ఈ ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చి ఉండకూడదు? కనీసం కుంభకర్ణుడైనా
ఆరు నెలలు నిద్రపోయి ఆరు నెలలు మేల్కొని ఉంటాడు. మరి జగన్ మోహన్ రెడ్డి గారు నాలుగున్నర సంవత్సరాలు నిద్రపోయారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని నిద్రలేచారు... సిద్ధం అంటూ బయల్దేరారు. ఇంతకుముందు ఎప్పుడైనా జగన్ ఇలా జనాల్లోకి వచ్చారా? బిడ్డలకు ఉద్యోగాలు వస్తున్నాయా అని అడిగారా? మీకు ఇళ్లు ఉన్నాయా అని అడిగారా? మరి ఇన్నేళ్లు ఏం చేస్తున్నట్టు?" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

# కాంగ్రెస్‌ను గెలిపిస్తే మూసీ ప్రక్షాళన

- మొదటి పేజీ తరువాయి

చేశామని, 30వేల మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, కాదని ఎవరైనా అంటే భువనగిరి అడ్డాగా బహిరంగ చర్చకు కాంగ్రెస్ సిద్ధమని సీఎం సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీలో తనతోపాటు ముఖ్యమంత్రి అయ్యే అర్హత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికే ఉందని, కోమటిరెడ్డి బ్రదర్స్ తనకు కుడి, ఎడమలైతే మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి తెలంగాణ కాంగ్రెసకు ఉద్ధండులని సీఎం అన్నారు.

**బీఆర్‌ఎస్, బీజేపీపై విమర్శలు**

భువనగిరి కార్నర్ మీటింగ్‌లో బీఆర్‌ఎస్, బీజేపీపై సీఎం రేవంత్‌రెడ్డి విమర్శల దాడి కొనసాగించారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విమర్శించే అర్హత ఎవ్వరికీ లేదన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ప్రజల రక్తాన్ని పీల్చి మాజీ సీఎం కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నెల రోజుల నుంచే కూలిపోతోందని కేసీఆర్ ప్రచారం చేస్తున్నాడని, రాష్ట్రంలో కాంగ్రెసను బలహీన పరిచేందుకు బీజేపీ, బీఆర్‌ఎస్ రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాయన్నారు. అందులో భాగంగా భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను ముందు పెట్టి వెనుకాల బీజేపి అభ్యర్థికి మద్దతుగా బూర ఊదుతున్న నీచుడు కేసీఆర్ అని విమర్శించారు. ప్రభుత్వం పడిపోతుందని ఎవరైనా అంటే ఉరికించి కొడతామన్నారు. ప్రభుత్వమేమి ఫుల్ బాటిల్ కాదని ఎద్దేవా చేశారు. నల్లగొండ ఫ్లోరైడ్ పాపం ముమ్మాటికీ కేసీఆర్‌దే అని అన్నారు. బీజేపీ మతం, దేవుడు, కేంద్ర దర్యాప్తు సంస్థల కేంద్రంగా రాజకీయాలు చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పదేళ్ల బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమీలేదని విమర్శించారు. దేశాన్ని మోదీ ముంచుతుండగా, రాష్ట్రాన్ని తన కుటుంబంకోసం ఓ కేడి ముంచాడని, మోదీ, కేడీ ఇద్దరు ఒకటేనని అన్నారు. త్వరలో రాహుల్‌గాంధీ నాయకత్వం లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరడం ఖాయమన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెసతో కలసి రావాలన్నారు. ఇప్పటికే సీపీఐ తమతో కలసి పనిచేస్తుండటం హర్షనీయమని, మరో వామపక్ష పార్టీ కూడ వారి నిర్ణయంపై పునరాలోచన చేసుకోవాలన్నారు.

**జోష్ నింపిన సీఎం రేవంత్‌రెడ్డి రోడ్‌షో**

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డికి మద్దతుగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం భువనగిరిలో నిర్వహించిన రోడ్‌షో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. సీఎం హోదాలో తొలిసారిగా భువనగిరిలో పర్యటించిన రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, స్థానికులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. స్థానిక హైదరాబాద్ చౌరస్తాలో ఓపెన్‌టాప వాహనంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనీల్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి, మందుల సామేల్, వేముల వీరేశం, మల్‌రెడ్డి రంగారెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డితో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ రోడ్‌షో నిర్వహించి వినాయకచౌరస్తా వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో సీఎం మాట్లాడారు. సుమారు రెండు గంటల పాటు సాగిన రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌కు రహదారికి ఇరువైపులా పెద్ద సంఖ్యలో బారులు తీరిన ప్రజ లు, కార్యకర్తలు సీఎంపై పూల వర్షం కురిపించారు. షేక్‌హాండ్ ఇచ్చేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు నిలువరించారు. అలాగే సీఎం ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. విపక్షాలపై వేసిన సెటైర్లు, విమర్శలకు ప్రజలు కరతాళ ధ్వనులతో మద్దతు పలికారు. జై కాంగ్రెస్, పీఎం రాహు ల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలనే నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు.పోలీసులు భారీబందోబస్తు నిర్వహించారు. రోడ్‌షో అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు వెళ్లారు.

**భారీ జనసందోహం.. ట్రాఫిక్ మళ్లింపు**

సీఎం రేవంత్‌రెడ్డి రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌తో భువనగిరిలో భారీ జన సందోహం నెలకొన్నది. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి జన సమీకరణ చేయడంతో పాటు సీఎంను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని వినేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో భువనగిరి జనసంద్రమైంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వాహనాలను పట్టణ శివారు ప్రాంతాల్లోనే పోలీసులు నిలిపివేశారు. దీంతో వారందరూ కాంగ్రెస్ జెండాలను ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ పట్టణంలోకి చేరారు. అలాగే ట్రాఫిక్‌ను పోలీసులు బైపాస్ రోడ్డుకు మళ్లించినా ఇక్కట్లు తప్పలేదు. ఇదే అదనుగా జేబుదొంగలు చేతివాటం చూపడంతో పలువురి జేబులకు చిల్లులు పడ్డాయి. డీసీపీ ఎం.రాజేషచంద్ర ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు కొనసాగింది. సీఎం రోడ్‌షోను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఎమ్మెల్యే కుంభం అనీల్‌కుమార్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మునిసిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రభుత్వాన్ని ముట్టుకుంటే మాడిపోతారు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముట్టుకుంటే కేసీఆర్, కేటీఆర్ సహా ఎవరైనా మాడి మసైపోతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి భువనగిరిలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ, నల్లగొండ ఎంపీ స్థానాన్ని ఐదు లక్షలు, భువనగిరి స్థానాన్ని నాలుగు లక్ష ల మెజార్టీతో కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనతో ఉమ్మడి జిల్లా సమస్యలకు నెలవుగా మారిందన్నారు. బీజేపీ కేంద్రంలో పదేళ్లు అ?ధికారంలో ఉండి రాష్ట్రానికి, ఉమ్మడి జిల్లాకు చేసిందేమీ లేదని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా ఉన్నా, నిధులు తేలేని దద్దమ్మ అని విమర్శించారు. తాను ఎంపీగా ఐదేళ్లపాటు పోరాడటంతో కేంద్రం ఎయిమ్స్‌కు రూ.1150కోట్లు మంజూరు చేసిందన్నా రు. ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారులను మంజూరు చేయించానన్నా రు. మునగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అసలైన ఆట ఇప్పుడే మొదలైందని, మరో 20 ఏళ్ల పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ టార్గెట్‌లో ఓ పొట్టాయన మాత్రమే మిస్ అయ్యారని, కానీ త్వరలోనే అందుకు తగిన పరిహారం చూడనున్నారని అన్నారు. ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీర్ల అయిలయ్య, మందుల సామెల్, వేముల వీరేశం మాట్లాడుతూ, అవినీతి బీఆర్‌ఎసకు, దురహంకార బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని, తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.

# సింహాలు కాదు.. పందికొక్కులు!

- మొదటి పేజీ తరువాయి

పందికొక్కుల సమూహం.. చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌ను కూడా తిడుతున్నారు. ఒకప్పుడు చంద్రబాబు చాలా సాఫ్ట్‌గా ఆలోచించేవారు. జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత చాలా మార్పు వచ్చింది. దుర్మార్గులపై కఠినంగా ఉండాలని నిర్ణయానికి వచ్చారు. ఆయనకు నేను తోడు. జగన్ అండ్ కోకు ఎదురుదెబ్బ తప్పదు. నరసాపురం గడ్డ నుంచి చెబుతున్నా.. సజ్జలా.. నువ్వు, మీ జగన్ పద్ధతులు మార్చుకోండి. లేదంటే కూటమి అధికారంలోకి వచ్చాక రోడ్డుపై మోకాళ్లపై దేకిస్తా' అని స్పష్టం చేశారు. ఇంకా ఏమన్నారంటే..

**వ్యక్తిగత జీవితాల గురించి ఎందుకు?**

ముగ్గురు పెళ్లాలంటావేంట్రా మూరు?డా.. వ్యక్తిగత జీవితాల గురించి ఎందుకు మాట్లాడుతున్నావ్? ప్రతి జీవితంలో ఒడిదొడుకులుంటాయి. సమస్యలు లేని కుటుంబం ఎక్కడుంటుంది? మీ సతీమణి భారతిని నీ పెళ్లాం అంటే నీకు కోపం రాదా..? వ్యక్తిగత జీవితాల జోలికొస్తే ఊరుకునేది లేదు. ఈ సీఎంకు రౌడీ గ్యాంగులు, బ్లేడ్‌బ్యాచ్‌లున్నాయి, వంతపాడే అధికారులున్నారు. ఈయనలా నాది రాజకీయాల్లో మూడో తరం కాదు.. మొదటి తరం. కింది స్థాయి కుటుంబం నుంచి వచ్చాను. పార్టీ పెట్టాను. రెండు చోట్ల ఓడిపోయాను. దెబ్బలు పడ్డా, రాజకీయాలు నుంచి పారిపోలేదు. పదేళ్లపాటు పార్టీని నిలబెట్టాను. జగన్ అధికారంలోకి వచ్చాక రౌడీ మూకలు పెరిగిపోయాయి. చంద్రబాబు సతీమణిని, షర్మిలను, చివరకు పినతండ్రి కుమార్తె చెల్లెలు సునీతనూ వదలలేదు. జగన్‌కు మళ్లీ అధికారమిస్తే ఆస్తులు కూడా మిగలవు. ఆస్తులపై ఆంధ్ర ప్రభుత్వ రాజముద్ర ఉండాలి. కానీ జగన్ బొమ్మ ఉంటుంది. ఆస్తులన్నీ డిజిటలైజేషన్ చేశాడు, ప్రభుత్వ ఆస్తులను అమ్మేశాడు, మళ్లీ అధికారమిస్తే ప్రైవేటు ఆస్తులనూ తాకట్టు పెట్టేస్తాడు. జగన్‌కు వంతపాడుతున్న నాయకులను ఇదే హెచ్చరిస్తున్నా.. మీ ఆస్తులూ దక్కవు. మళ్లీ ఆయనకు చాన్సిస్తే ఆడబిడ్డల మాన ప్రాణాలకు రక్షణ ఉండదు. ఆలోచించి ఓటేయండి.. ఎన్డీయేని గెలిపించండి.

**జగన్ గొడుకు కిందకు వెళ్తే ఎవరైనా రౌడీలే**

జగన్ గొడుగు కిందకు వెళ్లిన వారంతా రౌడీలుగా మారిపోతున్నారు. జక్కంపూడి రాజా నుంచి ముదునూరి ప్రసాదరాజు వరకు ఎవరైనా ఇంతే. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు, కోట్లు సంపాదించారు. బ్లేడ్ బ్యాచ్, రౌడీలను అడ్డం పెట్టుకుని విధ్వంసం సృష్టించారు. ఇక మీ రౌడీయిజం ఆపండి. నేను బయటకు రాగానే జగన్ కాపలా కుక్కలు బూతులు మాట్లాడతారు. సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేస్తారు. ఎన్నికల సమయంలో ఎర్రి గొర్రి వేషాలు వేస్తే తాటతీస్తాం. ఇప్పటి వరకు రాజకీయం వేరు.. ఇక నుంచి రాజకీయం వేరు. ఇప్పటి వరకు బూతుల అసెంబ్లీ చూశారు, ఆడపడుచులు, మహిళలపై నీచంగా మాట్లాడారు, ఇంట్లో నుంచి బయటకు రాని ఆడబిడ్డలను తిట్టే బ్యాచ్ మీది. మేం వచ్చాక అసెంబ్లీ పనితీరు ఎలా ఉంటుందో చేసి చూపిస్తాం. నా ఆశయం ఒక్కటే.. రాష్ట్రాన్ని బాగు చేయడం. అందుకు ఎన్డీయేకి ఓటేయండి.. 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్ కోసం బీజేపీ పెద్దలను ఒప్పించి.. పొత్తు కోసం నేను తగ్గాను. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేస్తాం. పోలవరాన్ని నిర్మిస్తాం. అన్న క్యాంటీన్లతో సమానంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్లు కూడా ఏర్పాటు చేసి పేదల కడుపు నింపుతాం.

**మత్స్యకారులకు 10 లక్షల బీమా..**

ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక మత్స్యకారులకు ఏ ప్రమాదం జరిగినా రూ.10 లక్షలు బీమా కల్పిస్తాం. మత్స్యకార వృత్తికి ప్రమాదంగా మారిన 217 జీవోను రద్దు చేస్తాం. మత్స్యకార సొసైటీలకు పూర్తి స్థాయిలో రుణాలందిస్తాం. గౌడ, శెట్టిబలిజలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తాం. మీరు చేయాల్సింది ఒక్కటే.. ఈ ఎన్నికల్లో మాకు అండగా నిలబడండి. జగన్ అధికారంలోకి వచ్చి ఆక్వా రైతులను ముంచేశాడు. విద్యుత్ యూనిట్ ధరను రూ.5కు పెంచాడు. హేచరీలకు రూ.8 చేశాడు.. రొయ్య రైతులకు గిట్టుబాటు లేకుండా చేశాడు. కూటమి అధికారంలోకి రాగానే ఆక్వా రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తాం. ధరలను పెంచేందుకు కృషి చేస్తాం. రాయితీలు, విద్యుత్ సబ్సిడీలు కల్పిస్తాం.

జగన్ కులాలను విడగొట్టి రాజకీయం చేయాలని చూస్తున్నాడు. కానీ నేను ఏకం చేస్తాను. నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను.. భారత రాజ్యాంగాన్ని నమ్మి రాజకీయం చేస్తున్నా.

జగన్‌లా నాపై 32 కేసులు లేవు. నా తెగింపు ఏమిటో ఆయనకు తెలియదు. ఆయన ఊహించుకునేదానికి పదిరెట్లు ఉంటుంది. ఆయనలా చిల్లర రాజకీయాలు చేయను. – పవన్ కల్యాణ్

# కూటమికి చిరంజీవి మద్దతు ఇవ్వడంపై సజ్జల స్పందన

ఏపీలో మూడు పార్టీల కలయిక శుభ పరిణామం అని, కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని మెగాస్టార్ చిరంజీవి పిలుపు ఇవ్వడం పట్ల ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. కూటమి అభ్యర్థులకు చిరంజీవి మద్దతు ప్రకటించడం పట్ల తామేమీ ఆశ్చర్యపోవడంలేదని అన్నారు. చిరంజీవే కాదు... ఇంకెవరైనా వచ్చి మద్దతు ఇచ్చినా తమకు నష్టం లేదని స్పష్టం చేశారు. ఎంతమంది కలిసి వచ్చినా వైసీపీని ఓడించడం జరగని పని అని ఉద్ఘాటించారు. ఏపీ ఎన్నికల ముఖచిత్రంలో ఇప్పుడొక స్పష్టత వచ్చిందని, ఇటువైపు సీఎం జగన్ ఒక్కరే ఉన్నారని, అటువైపు గుంటనక్కలు, తోడేళ్లు, ముళ్లపందులు ఉన్నాయని సజ్జల వ్యాఖ్యానించారు. ఇక, పవన్ కల్యాణ్ ఏమాత్రం పరిపక్వత లేని రాజకీయ నాయకుడు అని సజ్జల విమర్శించారు. పవన్ తీరు చూస్తుంటే చంద్రబాబు కోసమే పుట్టి, పెరిగినట్టున్నాడని వ్యంగ్యం ప్రదర్శించారు. చంద్రబాబు కోసమే పార్టీ పెట్టాడని, చంద్రబాబు బటన్ నొక్కితేనే కదులుతాడు, ఆగుతాడు అని ఎద్దేవా చేశారు. పవన్ రాజకీయ చరిత్రకు చంద్రబాబే ముగింపు పలుకుతారని సజ్జల వ్యాఖ్యానించారు.

# బీ ఫారం అందుకుని చంద్రబాబుకు పాదాభివందనం చేసిన నారా లోకేశ్

టీడీపీ అధినేత చంద్రబాబు నివాసం ఇవాళ పార్టీ అభ్యర్థులతో కళకళలాడింది. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసే టీడీపీ అభ్యర్థులకు చంద్రబాబు ఇవాళ తన నివాసంలో బీ ఫారాలు అందించారు. అభ్యర్థులతో ప్రమాణం చేయించారు. బీ ఫారాలు అందుకున్న వారిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణ, ఇటీవలే టీడీపీలో చేరిన రఘురామకృష్ణరాజు తదితరులు ఉన్నారు.

కాగా, బీ ఫారం అందుకున్న లోకేశ్... చంద్రబాబుకు పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా తనయుడికి చంద్రబాబు ఆశీస్సులు అందించారు.

# ప్రేక్షకులపైకి దూసుకెళ్లిన రేస్ కారు.. ఏడుగురు మృతి

- మొదటి పేజీ తరువాయి

కోల్పోయారు. 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉంది.

దియాతలావాలోని సెంట్రల్ హిల్ రిసార్ట్‌లో జరుగుతున్న రేసింగ్ ఈవెంట్‌లో పోటీపడుతున్న కారు ట్రాక్‌పై నుండి పక్కకు వెళ్లి ప్రేక్షకులను ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. మృతుల్లో నలుగురు ట్రాక్ అసిస్టెంట్లు ఉన్నట్లు ఓ పోలీసు అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. గాయపడ్డ వారిని హుటాహుటీన సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడ్డ వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# రైతులు అధైర్యపడొద్దు.. తక్కువ ధరకు అమ్ముకోవద్దు

పరిధిలోని మెట్టుబండల వద్ద కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రూ.2,203 మద్దతు ధర ఇప్పిస్తానని.. తక్కువ ధరకు అమ్ముకోవద్దన్నారు. అధికారులతో మాట్లాడి అండగా ఉంటానన్నారు. రైతులు అధైర్య పడొద్దన్నారు.

అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, డీఎం సివిల్ సప్లయ్ ఐకేపీ అధికారులతో మాట్లాడారు. వెంటనే వడ్ల కొనుగోలు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. 15 రోజుల నుండి వడ్లు పెట్టుకొని ఇక్కడే ఉంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 15 రోజులుగా కేంద్రంలో ధాన్యం ఉంచినా ప్రభుత్వం కొనడం లేదని.. వర్షంతో ధాన్యం తడిచిందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు ధాన్యం కొని రైతులను ఆదుకోవాలన్నారు. కేసీఆర్ హయాంలో ఇలాంటి
కష్టాలు లేవని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. మోటార్లు కాలిపోతున్నాయని.. రైతుబంధు పడడం లేదని ఆరోపించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతుల్లేవు

- మొదటి పేజీ తరువాయి

ధరకు ధాన్యం దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బీఆర్ ఎస్ లాగే కాంగ్రెస్ రైతులనుమోసం చేస్తుందన్నారు.వెంటనే తడిసిన ధాన్యం తో సహా రైతు పండించిన ప్రతి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. వడ్లు అమ్ముకున్న రైతులకు డబ్బులు ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. మేనిఫెస్టో పవిత్ర గ్రంథమన్న కాంగ్రెస్ నేతల్లారా.. వాటిని ఎందుకు అమలు చేయడం లేదని బండిసంజయ్ నిలదీశారు. ఎకరాకు రూ. 14 వేల చొప్పున బోనస్ ఇస్తారా ఇవ్వరా అని ప్రశ్నించ్చారు. కేసీఆర్ స్కూల్లో కాంగ్రెస్ ట్రైనింగ్ తీసుకుందని విమర్శించారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ రెండు లక్షల రూపాయల రుణమాఫీ డ్రామాలాడుతుందని బండి సంజయ్ విమర్శించారు. పంట నష్టపోతే పరిహారం ఇప్పటికీ అందని దుస్థితి నెలకొందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ లు దొందు దొందే అన్నారు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్.

# రేవంత్ రెడ్డి బాధ్యతాయుతంగా మాట్లాడాలి

- మొదటి పేజీ తరువాయి

చేసే వారు ఎవరైనా సరే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ముదిరాజ్ లకు రేవంత్ రెడ్డి ఏం హామీలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతాయుతంగా మాట్లాడాలని అన్నారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి కమ్యూనిస్టులను విమర్శించిన రేవంత్ రెడ్డి, తెలంగాణకు రాగానే కమ్యూనిస్టులను పొగుడుతున్నారని రఘునందన్ రావు పేర్కొన్నారు. ఆయన ఏం మాట్లాడతారో ఆయనకే అర్థం కావడంలేదని విమర్శించారు. ఆదిలాబాద్ లో మోదీని పెద్దన్న అన్నది రేవంత్ రెడ్డేనని వెల్లడించారు. అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినా హామీలు అమలు జరగలేదని అన్నారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ధ్వజమెత్తారు. రైతుల రుణమాఫీకి, ఆగస్టు నెలకు సంబంధం ఏంటని ప్రశ్నించారు.

దానం నాగేందర్ గత ప్రభుత్వంలో పదేళ్ల పాటు పదవి అనుభవించారని, బీఆర్‌ఎస్ ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఈసారి 10 కంటే ఎక్కువ లోక్ సభ సీట్లు గెలుస్తామని రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఇక, మాజీ సీఎం కేసీఆర్ పై కూడా రఘునందన్ రావు విమర్శనాస్త్రాలు సంధించారు. కేసీఆర్ అంటే ఆర్భాటం, ఆరంభం, అంతం అని అభివర్ణించారు. తొలుత టీఆర్‌ఎస్ పార్టీని స్థాపించారు.. తర్వాత దాన్ని బీఆర్‌ఎస్ గా మార్చారు... ఇప్పుడు ఆయన చేతిలోనే పార్టీ అంతమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. నాడు దిగ్విజయ్ సింగ్ చేసిన తప్పిదం వల్లే బీఆర్‌ఎస్ పార్టీ పదేళ్లు బతికిందని రఘునందన్ రావు అన్నారు.

# శరవేగంగా ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం.



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** స్థానిక ద్వారకపురి కాలనీ 7 వ వీధిలో నిర్మాణంలో ఉన్న ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం ఆలయ ముఖ మండపం, గర్భాలయానికి స్లాబ్ పోశారు. త్వరలో ఆలయ నిర్మాణం పూర్తి చేసుకుని యంత్ర ప్రతిష్టాపన మహొత్సవం జపనున్నట్లు ఆలయ ట్రస్టు చైర్మన్, కార్యదర్శి సోమిషెట్టి శ్రీధర్, ఉబ్బల వెంకటేశ్వర రావు లు తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఆలయానికి వస్తు రూపేణ, నగదు రూపంలో దాతలు విరాళాలు ఇచ్చి సహకరించాలని ఆలయ నిర్మాణ పర్యవేక్షకులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థల దాత రాగల చంద్రారెడ్డి, ట్రస్ట్ వైస్ చైర్మన్ లు తోట కిరణ్, గాదె నాగు, కోశాధికారి రాగల రమేష్ రెడ్డి, విష్ణు రెడ్డి, గంద్ర విజయ సారధి రెడ్డి, వీరిశెట్టి ప్రవీణ్, కేశవ రెడ్డి, సూర్య ప్రకాష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# చందాయిపేట గ్రామనీవాసి దండు విజయకి. డాక్టరేట్ పట్టా



**చేగుంట ఏప్రిల్ 21 ( సి కె న్యూస్ )** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని చందాయిపేట గ్రామానికి చెందిన దండు విజయ(%రూాంర్ా్రతీశీట) ఎ/శీ% రాజు ,ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాని పొందింది. సైన్స్ కళాశాలలోని ఆస్ట్రానమీ సబ్జెక్టులో " ఫోటో మెట్రిక్ అండ్ స్పెక్ట్రోస్కోపిక్ స్టడీస్ ఆఫ్ బీటాలైరే టైప్ బైనరీ సిస్టమ్స్ యూజింగ్ స్పేస్ అండ్ గ్రౌండ్ బేస్డ్ టెలిస్కోప్స్" అనే అంశం పైన ప్రొఫెసర్ %ఖ%. శ్రీరామ్ ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేసినందుకుగాను గురువారం రోజున ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ ను పొందింది. ఈ సందర్భంగా విజయని సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ,డైరెక్టర్, ఆస్ట్రానమీ డిపార్ట్మెంట్ హెడ్, ఫ్రెండ్స్, స్థానిక తాజా మాజీసర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మరియు ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించాలి విస్తృత ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (21-04-2024)** భారతదేశంలో అందివర్గాలకు సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని గూడూరు పట్టణంలో బిజెపి అర్బన్ మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపడుతున్నారు. ఆదివారం గుడ్డ ఒకటో పట్టణంలోని తూర్పు వీధి, పూల తోట, బ్రాహ్మణ వీధి, కరణాల వీధి ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎన్టీఆర్ కూటమి తిరుపతి బిజెపిఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావుకు కమలం గుర్తుపై, గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తుకే ఓటేసి గెలిపించాలన్నారు. ఇంకా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో పేదలు, రైతులు, యువత, మహిళల అభివృద్ధి ధ్యేయంగా అనేక పథకాలు రూపొందించాలని భవిష్యత్తులో అభివృద్ధిలో ముందుకు పోవాలంటే ఎన్ డి అని గెలిపించాలని కోరారు. డబల్ ఇండియన్ ప్రభుత్వం వస్తేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు దయాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు, వీరి బోయిన వెంకటేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న జరిగే మాలోత్ కవిత నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

- బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ నాయకులు తాండ్ర వెంకట రమణారావు.. మానే రామకృష్ణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,** ఈనెల 23న మహబూబాబాద్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత నామినేషన్ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు..ఈ సమావేశంలో కోటగిరి ప్రభోద్ కుమార్.ఆకోజు సునీల్ కుమార్.తాండ్ర నర్సింహారావు. రేపకా పూర్ణ చంద్రరావు. కోలా రాజు.ఉడతా రమేష్.బత్తుల నర్సింహులు. సింగిడాల సతీష్.ఐనాల రామకృష్ణ తదితరులు ఉన్నారు

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోగూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రసూతి వార్డు కు సీలింగ్ ఫ్యాన్స్ మరియు ఆర్తో విభాగానికి ఆర్తో పరికరంలో వితరణ




**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (20/4/24)** శనివారం సాయంకాలం గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి రోటరీ క్లబ్ సభ్యులు మరియు లిబర్టీ స్టైల్స్ జనరల్ మేనేజర్
బి రమేష్ బాబు సంయుక్తంగా ప్రసూతి వార్డుకు 10 సీలింగ్ ఫ్యాన్స్ ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఆర్తో విభాగానికి ఆర్తో పరికరాలు కూడా రోటరీ సభ్యుల సహకారంతో ఇవ్వడం జరిగింది రోటరీ వైస్ ప్రెసిడెంట్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ గవర్నమెంట్ హాస్పిటలకు అంతకు మునుపు కూడా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చాలా సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు .ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యాం యాదవ్ మాట్లాడుతూ పై రెండు సేవా కార్యక్రమాలకు మా రోటరీ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో నిర్వహించడం జరిగిందని తెలిపిన అదేవిధంగా ఈ గవర్నమెంట్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశాన్నిచ్చినటువంటి సూపర్డెంట్ డాక్టర్ షారీనా మేడం కి ఇన్చార్జి సూపర్డెంట్లు డాక్టర్ రాజా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను భవిష్యత్తులో ఈ హాస్పిటల్ కి మౌలిక సదుపాయాలు
ఏదైనా అవసరమైనచో మా క్లబ్ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని ఆ కార్యక్రమాలను చేసే దానికి ముందుంటావని ఈ సందర్భంగా తెలిపారు. సీనియర్ లోటేరియన్ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు సేవ చేసే దానికి మా రోటరీ క్లబ్ ఏప్పుడు ముందుంటాదని అందులో భాగంగానే ఈరోజు ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని తెలిపారు. ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ రాజా గారు మాట్లాడుతూ ఈ గవర్నమెంట్ హాస్పిటల్ కి భవిష్యత్తులో మీ రోటరీ క్లబ్ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రెసిడెంట్ తిరుమూరు సురేష్ రెడ్డి , గవర్నమెంట్ హాస్పిటల్ ఇంచార్జ్ సూపర్నెంట్ డాక్టర్ రాజా, ఆర్తో డాక్టర్ రాఘవేంద్ర , డాక్టర్ మధుసూదన్ , సీనియర్ రొటేరియన్ దశరథ రామ్ రెడ్డి , ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యామ్ యాదవ్, సెక్రెటరీ శ్రావణ్ కుమార్, రొటేరియన్స్ బాలకృష్ణ రాజు , జిజి నాయుడు , టీ.వీ .రవికుమార్, జగదీష్ నాయుడు, బలరాం రెడ్డి ,మౌలాల ,వైద్య సిబ్బంది మరియు నర్సులు పాల్గొని పై రెండు కార్యక్రమాల్ని జయప్రదం చేయడం జరిగింది.

# మార్నింగ్ వాక్ లో పాల్గొన్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్





- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ పట్టణంలో ఆదివారం
మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. మినీ స్టేడియంలో క్రీడాకారులు, సీనియర్ సిటిజన్స్ ను కలిసి నాగర్ కర్నూల్ ప్రాంతంలో దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కూరగాయల మార్కెట్ లో చిరు వ్యాపారులకు కలిశారు. మార్కెట్ లో హమాలీల కష్టాలు తెలుసుకోవడం కోసం బరువైన బస్తాలు మోసారు. స్థానిక ప్రజలతో మమేకమవుతూ ఆర్టీసీ బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా,గాంధీ చౌరస్తా, రామాలయం చౌరస్తా లో మార్నింగ్ వాక్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నన్ను ఎంపీగా గెలిపిస్తే రానున్న రోజుల్లో పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రజలందరినీ ఆదుకుంటారని ఆయన భరోసా కల్పించారు ఆయనతోపాటు మార్నింగ్ వాక్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు,మాజీ జెడ్పీటీసీ కాటం జమ్ములయ్య, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, బీసీ నాయకులు కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# మొక్కంపాడు తండా లో ఘనంగా గ్రామదేవతలకు బోనాల సందడి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిది ఏప్రిల్ 21,** టేకులపల్లి మండలంలోని మొక్కంపాడు తండా గ్రామంలో బొడ్రాయి శీతల పరమేశ్వరి ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్ట గత వారం రోజుల క్రితం అంగరంగవైభవంగా నిర్వహించుకోవడం జరిగింది.
అందులో భాగంగా 9 వ రోజు ఉత్సావాలలో సందర్భంగా గ్రామ దేవత అమ్మవార్లకు బోనాలు జరిగే కార్యక్రమాలలో ఆదివారం మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మేళా తాళాలతో, డప్పు వాయిద్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రతి ఇంటికి ఒక బోనం ఎత్తుకున్న మహిళలు భారీ ఊరేగింపుతో బోనాలు,టెంకాయలు సమర్పించారు ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,భక్తులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# జటప్రోల్,పెంట్లవెల్లి, కొండూర్ గ్రామాలలో పర్యటించిన మంత్రి జూపల్లి

- ప్రజల వద్దకే పరిపాలన.... ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**సీ కే న్యూస్ ప్రతినిధి,పెంట్లవెల్లి:** కాంగ్రెస్ వచ్చింది మార్పు తెచ్చింది అనే విధానాన్ని నిజం చేస్తూ ప్రజల వద్దకే పాలన అంటూ సుడిగాలి పర్యటనలు చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు. ఆదివారం పెంట్లవెల్లి మండల కేంద్రంతో పాటుగా మండల పరిధిలోని జట ప్రోల్ మరియు కొండూరు గ్రామాలలో గ్రామ ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవస్థలో,పాలనలో మార్పు వచ్చింది అని పదేళ్ల బీఆర్ఎస్ పాలన లో జరిగిన విధ్వంసానికి రాష్ట్ర ప్రజలు విసుగెత్తి పోయారు అని వారు మాట్లాడుతూ అన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న ఆరు గ్యారంటీ లను అమలు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేశామని రాబోయే రోజుల్లో ఇచ్చిన మాట ప్రకారం మిగతా హామీలను నెరవేర్చుతామని ఆయన తెలిపారు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరు మరొకసారి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి ఇంకా అహంకారం తో విర్ర వీగుతున్న బీఆర్ఎస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్పాలని మంత్రి జూపల్లి ప్రజలకు పిలుపిచ్చారు ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల మరియు ఆ పరిధిలోని జటప్రోలు, గోపులాపూర్ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు మంత్రి జూపల్లి ప్రధాన అనుచరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ ప్రజలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)ఏప్రిల్ 21:** చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెంగ్రామానికి చెందిన ఫీల్డ్అసిస్టెంట్ ఊదరి సంజీవ మంగళవారం అనారోగ్యంతోఅకాల మరణం చెందారు. ఆయన అంత్యక్రియల కోసం గ్రామ ప్రజలందరూ వారికి తోచిన విధంగా ప్రతి ఒక్కరు ఆర్థిక సాయం చేశారు. గ్రామ ప్రజలు చేసిన ఆర్థిక సాయం మొత్తం 56 వేల రూపాయలు మృతుని కుటుంబానికి ఆదివారం గ్రామ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బత్తుల శ్రీహరి, గ్రామ పెద్దలు వల్లబోతు నారాయణ, ఐతరాజు శ్రీనివాస్ ,ఐతరాజు లింగస్వామి, దాసరి లింగయ్య, యువకులు ఊదరి శ్రీనివాస్, రాచకొండ భార్గవ్, వల్లబోతు నరేష్ డాకోజి సతీష్, దాసరి గణేష్, వల్లబోతు సురేష్, జంగం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులుగా శీలం రామ్మోహన్ రెడ్డి.

నియమించిన రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేందర్. రాష్ట్ర సేవాదళ్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,** భద్రాచలం మండలం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులుగా శీలం రామ్మోహన్ రెడ్డి నీ నియమించిన రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేందర్. రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేందర్ మరియు రాష్ట్ర సెక్రటరీ కోడుమూరి దయాకర్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేంద్ర, రాష్ట్ర సెక్రటరీ కొద్దుమూరి దయాకరరావు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నరసింహారావు జిల్లా సెక్రటరీ కోదుమూరి కోటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ కు భారీ మెజారిటీ అందివ్వాలి:



**సి కే న్యూస్ రాజాపేట,(మహమ్మద్ జహంగీర్) ఏప్రిల్ 20 :** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఆలేరు నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందివ్వాలని అందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నియోజకవర్గ కొలనుపాక యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరాడు.

# నామినేషన్ వేస్తున్నా ఆశీర్వదించండి నామినేషన్ కు విరివిగా తరలిరావాలి

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగ మురళి
- ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీ తోగెలిపించాలి
- గూడూరు నియోజకవర్గ వైసిపి అడ్డా కావాలి
- నియోజకవర్గ సమావేశంలో వైసీపీ నాయకులు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (21-04-2024)**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈనెల 23న నామినేషన్ వేస్తున్నానని నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఆశీర్వదించాలని మేరిగ మురళీధర్ కోరారు. ఆదివారం గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఉన్న వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో కలిసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు
ఈనెల 23వ తేదీ గూడూరు పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం లో 8.30 గంటలకి పూజలు నిర్వహించి ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్నామని ఈ కార్యక్రమానికి వైసీపీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు విరివిగా తరలి రావాలని కోరారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా వైసిపి ప్రభంజనం కనిపిస్తుందని ఇదే ఉత్సాహంతో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. నామినేషన్ వేయడంతోనే అసలైన యుద్ధం మొదలైందని ఆ యుద్ధంలో విజయం సాధించాలంటే బూత్ స్థాయిలో పటిష్టంగా ప్రణాళికాబద్ధంగా ఫోన్ మేనేజ్మెంట్ చేయాలని వైసిపి సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుండి జరిగిన రెండు ఎన్నికల్లోను జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ జెండా ఎగరేసామని అదే క్రమంలో 2024 లో జరిగే ఎన్నికల్లో కూడా వైసీపీ అభ్యర్థులు గెలిపించి తిరుపతి పార్లమెంటు, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న గురుమూర్తి, మేరిగ మురళీధర్ లను గెలిపించి గూడూరు,తిరుపతి పార్లమెంట్ స్థానాలు వైసీపీ అడ్డగా నిలవాలని అందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమ కార్యక్రమాలే వైసీపీ విజయానికి సోపానాలున్నారు. గూడూరు పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ వస్తుందన్నారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి నాసి న నాగులు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో నమ్మకం, నయవంచకుల మధ్య జరిగే ఎన్నికలని ఆ ఎన్నికల్లో నయవంచకులకు ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అందించి ప్రజల గుండెల్లో ఉన్నారని ఆ ప్రజలే ఆయనకు అండని ఆ ప్రజల ఓట్లతో జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. పట్టణ వైసిపి అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేరిగ మురళీధర్ ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించి పంపారని ఆయనను భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా అందిద్దాం అన్నారు. గూడూరు రూరల్ పార్టీ అధ్యక్షులు ,మల్లు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఇచ్చిన హామీలను నూరు శాతం మన పరిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. గూడూరు నియోజకవర్గంలో ప్రజలు ఎమ్మెల్యే గా మేరిగ మురళీధర్ ను, ఎంపీగా గురుమూర్తిని భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,కోట చిట్టమూరు, వాకాడు, మండల పార్టీ అధ్యక్షులు సంపత్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రంజన్ రెడ్డి,మహేందర్ రెడ్డి,వాయు గండ్ల నాగరాజు ,తాళ్లూరు శ్రీనివాసులు , కొట్టు ఉదయ్ కుమార్, గూడూరు ఎంపీపీ గురవయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# బుడగం శ్రీనివాస్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన పోరిక సాయి శంకర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,**టి పి సీ సి సభ్యులు బుడగం శ్రీనివాస్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తనయుడు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తనయుడు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్ టి పి సీ సి బుడగం శ్రీనివాస్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోరిక సాయి శంకర్ ని బుడగం శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మైనారిటీ సెల్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా సేవతో సత్కరించారు. అనంతరం సాయి శంకర్ , భద్రాచలం నియోజకవర్గం ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు అన్నిటినీ సమన్వయ పరచి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పై చొరవ తీసుకోవాలని బుడగం శ్రీనివాస్ ని కోరారు.
టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ తో ప్రస్తుతం జరుగుతున్న విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు.
పార్లమెంట్ ఎన్నికలపై జరిగిన చర్చలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, మైనార్టీ సెల్ పార్లమెంటు ఎలక్షన్ పరిశీలకులు మహమ్మద్ జిందా, ఎం.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చింతిరేలా సుధీర్, కొత్త హరీష్, సన్నీ,తేజ, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి చెట్టుపై కాలుజారి సబ్ స్టేషన్ ఆపరేటర్ మృతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ జన్కో కాలనీ సబ్ స్టేషన్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఎండి గౌస్.
ఆదివారం జెన్కో గెస్ట్ హౌస్ లో మామిడి చెట్టుపై కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి పడి అక్కడికక్కడే మృతి..

# సింగరేణి ఏరియా కాలరీస్ ఆధ్వర్యంలో లక్ష 25 వేల రూ" విలువగల వస్తువులు వితరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,** భద్రాచలం పట్టణంలో కూనవరం రోడ్డు ఉన్నటువంటి సరోజినీ వృద్ధాశ్రమ నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి ఏరియా కాలరీస్ పీవీకే 5 మైన్ జనరల్ మేనేజర్ సలాం రాజ్ ఏజెంట్ రవీందర్ మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ హెల్పర్ ఆఫీసర్ అజయ్ ఆధ్వర్యంలో లక్ష 25 వేల రూపాయల విలువ చేసే ఏసీ ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్ ఫ్యాన్లు నిత్య అవసర వస్తువులు ఆశ్రమ నిర్వాహకురాలు సరోజినీకి అందజేశారు , ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు విజయ్ గిరి శ్రీనివాసరావు సాయి పవన్ ఏఐటీయూసీ భూక్య రమేష్ ఐ ఎన్ టి యు వై శంకర్. హెచ్ఎంఎస్ బోరింగ్ శంకర్. సారయ్య రమేష్ సాంబమూర్తి కుమార్ కృష్ణ దేవ్ సింగ్ మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ మిలీషియా మరియు కమిటీ సభ్యుల లొంగుబాటు.




- సత్ఫలితాలు ఇస్తున్న నిషేధిత మావోయిస్ట్ ల సరెండర్ కార్యక్రమం "ఆపరేషన్ చేయూత"

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,**ఛత్తీస్గఢ్ రాష్ట్రం కిష్టారం పి ఎస్ పరిధిలోని తెలంగాణ- ఛత్తీస్గఢ్ సరిహద్దు గ్రామాలైన దోకుపాడు మరియు పుట్టపాడు గ్రామాల నుండి నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో మిలీషియా డెప్యూటీ కమాండర్ మరియు కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న ఆరుగురు వ్యక్తులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోయారు.

**లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ మిలీషియా మరియు కమిటీ సభ్యుల వివరాలు**

1. రవ్వ సన్న, తండ్రి:మంగా, 31సం.లు, మిలిషియా సభ్యుడు, నివాసం. దోకుపాడు
2. ముసికి సన్న ఏ శ్రీను, తండ్రి: రామ, 30సం.లు, మిలిషియా సభ్యుడు, నివాసం దోకుపాడు
3. మడకం జోగా, తండ్రి కుమ్మ, 45సం.లు, కమిటీ సభ్యుడు, నివాసం దోకుపాడు
4. కోవాసి మంగ, తండ్రి: బుద్ర, 28 సం.లు మిలీషియా సభ్యుడు, నివాసం దోకుపాడు.
5. రవ్వ లక్క, తండ్రి: సోమ, 35 సం.లు, కమిటీ సభ్యుడు, నివాసం దోకుపాడు.
6. కర్టం పొజ్జా, తండ్రి: గంగా, మిలీషియా డెప్యూటి కమాండర్ నివాసం. పుట్టపాడు.

పోలీస్ అధికారుల సమక్షంలో లొంగిపోయిన పై ఆరుగురు గత కొన్ని సంవత్సరాలుగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ మిలీషియా మరియు కమిటీ సభ్యులుగా పని చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన చర్ల ఏరియా కమిటీ మరియు ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన కిష్టారం ఏరియా కమిటీ సాయుధ దళ సభ్యులతో కలిసి తెలంగాణ ఛత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతంలో పలు విధ్వంసకర సంఘటనలు, పోలీసులను హత మార్చడానికి ఐ ఈ డి బాంబ్ లు అమర్చిన పలు సంఘటనలలో పాల్గొన్నారు.
కాలాను గుణంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల విముఖత ఏర్పడి, తెలంగాణ- ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధిని గుర్తిస్తూ, తమ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం గ్రామస్తులతో చర్చించి, నిర్ణయం తీసుకొని పోలీస్ అధికారులు ఎదుట లొంగిపోయారు.
ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ తెలంగాణ ఛత్తీస్గఢ్ సరిహద్దు గ్రామాలలో పర్యటిస్తూ నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా ఆకర్షితులై ఈ ఆరుగురు లొంగిపోయారు.
గత కొంతకాలంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ ఆదివాసి ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో అడవి ప్రాంతానికి మాత్రమే పరిమితమై, కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూలే లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడే రోడ్లను ధ్వంసం చేయడం, సెల్ఫోన్ టవర్లను కాల్చి వేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయక ఆదివాసి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ ఆదివాసి ప్రజల అభివృద్ధికి ఆటంకంగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టు సభ్యులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది.
అదేవిధంగా లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు గాని, మీలీషియా సభ్యులకు గానీ భద్రాచలం పోలీస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము, మీరు స్వయంగా గాని లేదా కుటుంబ సభ్యుల ద్వారా గాని మీకు సమీప పోలీస్ స్టేషన్ అధికారులను గానీ లేదా జిల్లా పోలీస్ ఉన్నతాధికారు లను గాని సంప్రదించ గలరని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయే దళ సభ్యులకు మిలీషియా సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల
ప్రతి ఫలాలను అందించడానికి భద్రాచలం పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది ప్రెస్ మీట్ లో పాల్గొన్న అధికారులు పరితోష్ పంకజ్, , ఏఎస్పి భద్రాచలం,
రితేష్ ఠాకూర్, కమాండెంట్, 141 బి ఎన్, సీ ఆర్ పీ ఎఫ్,
కమల్ వీర్ యాదవ్, రెండోవ ఇన్ కమాండెంట్, 141 బి ఎన్, సీ ఆర్ పీ ఎఫ్, రేవతి అర్జునన్, అసిస్టెంట్ కమాండెంట్, 141 బి ఎన్, సీ ఆర్ పీ ఎఫ్,
బి. అశోక్, సీఐ దుమ్ముగూడెం, ఏ రాజు వర్మ, సీఐ చర్ల, పి గణేశ్, ఎస్ ఐ దుమ్ముగూడెం, అసి. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తదితరులు ఉన్నారు..

# భద్రాద్రి ఆలయం వద్ద చాలాకాలంగా విధులు నిర్వహించిన హెూంగార్డు కు ఘన సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్ద చాలాకాలంగా హెూంగార్డుగా విధులు నిర్వహించి ఈరోజు రిటైర్డ్ అయిన హెూంగార్డు వెంకటేశ్వర్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎల్ రమాదేవి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండింటెంట్ సాయిబాబు. టెంపుల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదాన్ని తొలగించిన అధికారులు.

- పొంచి ఉన్న ప్రమాదాన్ని తొలగించి విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించినటు వంటి అధికారులకు ధన్యవాదాలు తెలియజేసిన
- పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,** చర్ల మండల పరిధిలోని తేగడ గ్రామంలో ఉన్న ప్రైమరీ స్కూల్ ని ఇటీవల కాలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల నాయకత్వం సందర్శించడం జరిగిందని పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తెగడ గ్రామం ప్రైమరి స్కూల్లో ఒక పెద్ద వృక్షం పూర్తిస్థాయిలో ఎండిపోయి విద్యార్థులు వాడుతున్న బాత్రూం వైపు పూర్తిగా ఒరిగిపోవడం కారణంగా ఆ చెట్టును తక్షణమే తొలగించాలని పిల్లల ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని ఇటీవల కాలంలోనే ఈ సమస్యను స్థానిక అధికారులు దృష్టికి తీసుకుపోవడం జరిగిందని ఆయన అన్నారు. తక్షణమే అధికారులు నిర్లక్ష్యం వహించకుండా స్పందించి విద్యార్థుల పట్ల స్కూలు సిబ్బంది పట్ల పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి ఆ ఒరిగిపోయిన ఎండిపోయిన చెట్టును తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థుల పట్ల పొంచి ఉన్న ప్రమాదాన్ని తొలగించి చిన్నారుల ప్రాణాలకు రక్షణ కల్పించి నటువంటి అధికారులకు మా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ తరపున పేరుపేరునా విప్లవ అభివందనాలు తెలుపుకుంటున్నామని ఆయన అన్నారు. మాస్ లైన్ పార్టీ నాయకత్వం ప్రజాసమస్యల పరిష్కారం కై నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

# పొదెం వీరయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన పోరిక సాయి శంకర్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు పొదెం వీరయ్య ని మర్యాదపూర్వకంగా భద్రాచలం లోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి దుశాలులతో సత్కరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మరియు మన పార్లమెంటరీ ఎన్నికల అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తనయుడు పోరిక సాయి శంకర్ , ఈ సందర్భంగా వారు భద్రాచలం పినపాక మరియు ఇల్లందు నియోజకవర్గాల్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ క్యాంపెయినింగ్లు మరియు ఇతరత్రా వ్యవహారాలపై సుదీర్ఘంగా చర్చించారు.



## రాజపేట మండలంలో విస్తృతంగా కొనసాగుతున్న బిజెపి ప్రచారం





**సి కే న్యూస్ రాజాపేట, (మహామ్మద్ జహంగీర్) ఏప్రిల్ 21 :**రాజాపేట మండలంలో ఆదివారం పలు గ్రామాలలో బిజెపి శ్రేణులు భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వుకు ఓటు వేయాలని వారు ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. సింగారం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు దొంతి బాబు ఆద్వర్యంలో 86, మరియు 87 బూత్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించి నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ , మూడవ సారి మోడీ గారి విజయానికి సహకరించాలని, భువనగిరి లో బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బోనాల కర్ణాకర్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కోల.శ్రీను ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు. సోమరం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు పుప్పాల సతీష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజపేట పట్టణ కేంద్రంలో 98వ, బూత్ లో బిజెపి ఇంటింటి ప్రచారం జరిగింది.

## ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున భువనగిరి కార్నర్ మీటింగ్ కు బయలుదేరిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 21:**భువనగిరి పట్టణంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ ర్యాలీ కార్నర్ మీటింగ్ కు ఆలేరు నియోజకవర్గం నుండి సుమారు 20వేల మంది తో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పెద్దఎతున్న బయలుదేరి వెళ్లారు.చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ ర్యాలీ కార్నర్ మీటింగ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు,తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ,మునుగోడు ఎమ్మెల్యే,భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి రాజగోపాల్ రెడ్డి,విచ్చేస్తున్న సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సుమారు 20వేల మందితో భువనగిరి బయలుదేరారు.ఈ సంధర్భంగా యాదగిరిగుట్ట లో నాయకులు,కార్యకర్తల తో జెండా ఉపి ర్యాలీ ని ప్రారంభించారు..

## సన్నాక సమావేశంకు ఆదూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో బయలు దేరిన కాంగ్రెస్ నాయకులు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రియల్ 21** .నల్గొండ పార్లమెంటు సన్నాహక సమావేశం హుజూర్ నగర్ నియోకవర్గ కేంద్రంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సన్నాహక సమావేశంకు కాంగ్రెస్ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో బయలు దేరిన మఠంపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.తదితరులు పాల్గొన్నారు





## దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం: డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు





- భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలి
- రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయం
- దేశంలో చట్టాలు అమలు కావాలంటే కాంగ్రెస్ గెలుపు చారిత్రాత్మక అవసరం
- రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల తరహాలో, కేంద్రంలో రాహుల్ గాంధీ ఐదు గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కాంగ్రెస్ మేనిఫెస్టో విప్లవాత్మకం
- ఏడాదికి పేద మహిళకు లక్ష రూపాయలు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం
- కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టో చూసి ప్రజలు తమ ఓటును కాంగ్రెస్కు వేసేలా నిర్ణయం తీసుకోవాలి
- ఈ ఎన్నికల్లో ఆర్ టి ఐ కార్యకర్తలు, మేధావులు విద్యావంతులు కాంగ్రెసును గెలిపించాలి..
- దేశానికి గాంధీ కుటుంబ త్యాగం మరువలేము
- కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనం అవుతుంది
- కాంగ్రెస్ తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 21:**దేశంలో చట్టాలు సమగ్రంగా అమలు కావాలంటే 18 వ లోక్ సభ ఎన్నికల్లో, రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించేందుకు మేధావులు, విద్యావంతులు కృషి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లోని మున్నూరు కాపు సంఘం భవనం లో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యగ్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానినీ చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాల్లో పేద మహిళలకు, రైతులకు,యువకులకు, శ్రామికులకు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు.ప్రతి పేద మహిళకు ఏడాదికి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం అనేది కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తెస్తే, జవహర్ లాల్ నెహ్రూ దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణం చేయగా, రాజీవ్ గాంధీ దేశానికి టెక్నాలజీ పరిచయం చేశారు. సోనియాగాంధీ సమాచార హక్కు చట్టం తీసుకురాగా,ఇదే తరహాలో రాహుల్ గాంధీ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం అభినందనీయం అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు.దేశ సమగ్రతను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృతులను, లౌకికవాదం, సమానత్వం రక్షించబడాలంటే దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే లోక్ పాల్ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, గృహహింస చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుడు గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు.సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు పేర్కొనడం హర్షనీయమన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు.సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేసి, తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ పంచాయతీరాజ్ ఎంఏ కరీం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పారదర్శక పాలన కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖుర్షీద్ పాషా, ఫెడరేషన్ %ఎ.=.జ% అధ్యక్షుడు సామారామ్మోహన్ జిల్లా అధ్యక్షుడు సురేష్ రాష్ట్ర నాయకులు శంకర్ రాథోడే గంట విద్యాసాగర్ రెడ్డి కొంపల్లి సురేష్, నీలం ఘని, చల్ల బిక్షపతి శ్రీనివాస్, సురేష్, శ్రీకాంత్, మహేష్, ఆర్ టీ ఐ నాయకులు పోతుగంటి సంపత్ కుమార్,చింతకింది వెంకటేశ్వర్లు,మొహమ్మద్ గౌస్,బాబు, చింతల రామకృష్ణ,చింతకింది కృష్ణ, నజీం,బాబు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి రోడ్ షో బహిరంగ సభకు భారీ జన సమీకరణను తరలిస్తున్న కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 21:** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా భువనగిరి పట్టణ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్ షో బహిరంగ సభకు తరలివెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పాటు అయినా రెండు రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య భీమా ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ మహిళలకు 500కే గ్యాస్ సిలిండర్ అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు..భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యంత మెజార్టీతో గెలిపిస్తామని ఇంటింటా కి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 న్యాయ్ పథకాలను తీసుకువెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ తోట మహేందర్ మల్లేష్ సాయి ప్రభాకర్ పోచయ్య యాదగిరి నరసింహ మహేందర్ రాజు అరవింద్ వేణు నర్సింగరావు మహిళలు లక్ష్మమ్మ మంజుల లావణ్య రాధిక రోజా పద్మ తదితర మహిళలు ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా జటప్రోలు బీఆర్ఎస్ నాయకులు

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పార్లమెంటుకు పంపుతాం
- ఆర్ఎస్పీ గెలుపే లక్ష్యం
- ఆర్ఎస్పీ రోడ్ షో కు మద్దతుగా బయలుదేరిన జటప్రోలు బీఆర్ఎస్ నాయకులు
- జటప్రోలు గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ

**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా రోడ్ షో లో పాల్గొంటున్న సందర్భంగా ఆయనకు మద్దతుగా జటప్రోలు గ్రామ మాజీ సర్పంచ్ ఎస్.కె ఖాజ ఆధ్వర్యంలో జటప్రోలు గ్రామం నుంచి పెద్ద ఎత్తున పెంట్లవెల్లి మండల కేంద్రానికి బయలుదేరి ఆర్ఎస్పి నాయకత్వం వర్ధిల్లాలి, ఆర్ఎస్పి గెలుపే లక్ష్యం , అంటూ ఆర్ఎస్పి ని పార్లమెంటుకు పంపే వరకు నిద్రపోము అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోడ్ షోకు బయలుదేరిన జటప్రోలు గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముడు కుర్మయ్య షాబుద్దీన్ పుల్లయ్య రాఘవరెడ్డి శాలయ్య కురుమయ్య రియాజ్, కార్తీక్ , రవి గౌడ్ ,రాజు, యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ గా పెద్దగోని మౌనిక నియామకం.



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)ఏప్రిల్ 21**:యువజన కాంగ్రెస్ అనుబంధ సంఘం శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంటు ఎన్నికల కోఆర్డినేటర్ గా చౌటుప్పల్ పట్టణానికి చెందిన పెద్దగోని మౌనిక గౌడ్ నియమితులయ్యారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త కాపు శివసేన రెడ్డి ఆదేశానుసారం శక్తి సూపర్ షి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కొత్త విద్యా రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకానికి సహకరించిన రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ కి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సురభి ద్వివేది కి, సయ్యద్ ఖలీద్ కి, శక్తి సూపర్ షి జాతీయ కోఆర్డినేటర్ రిషి భార్గవ కి ధన్యవాదాలు తెలియజేశారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని మౌనిక గారు తెలియజేశారు.

## ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అభ్యాసక పరిచయ కార్యక్రమం...



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 21:**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అభ్యాసక సహాయ కేంద్రంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అభ్యాసక పరిచయ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కోఆర్డినేటర్ బి వెంకటేశం గారు మాట్లాడుతూ విద్యార్థులు యూనివర్సిటీ అందించే సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పరీక్షల విధానము ప్రాక్టికల్స్ మరియు ఆఫ్లైన్ ఆన్లైన్ తరగతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జగదీష్ ,సరిత ,మమత, వినోద ,రేవంత్ , ఉపేంద్ర,జానీ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి నుంచి బలరాంకు భారీ మెజార్టీతో గెలిపిద్దాం - పొదెం వీరయ్య.





● డిసిసి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 21,**మే 13న జరగనున్న మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన పోరిక బలరాం నాయక్ ఓటేసి భద్రాద్రి నుంచి బలరాంకు భారీ మెజార్టీ ఇద్దామని డిసిసి అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. భద్రాచలంలో వీరయ్య నివాసగృహం లో ఆదివారం జరిగిన భద్రాచలం పట్టణ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామని, ఇక దేశంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటే మంచిది అన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తోందని, ఇక మోడీ ఇంటికి పోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.
బలరాం నాయక్ ను గెలిపించు కోవడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు నేడు సుఖశాంతులతో జీవిస్తున్నారని ఆరు గ్యారెంటీల ను ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని పొదెం అన్నారు.
ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికలు కూడా జరగబోతున్నాయని కష్టపడే ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తకు పెద్ద పీట కల్పిస్తామని వెల్లడించారు.
ఈ సమావేశంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు నలుపు దుర్గాప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎసి సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్ముళ్ళ వెంకటేశ్వరరావు, రౌతు నరసింహారావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దారా తరుణ్ మిత్ర, యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ , నియోజకవర్గ అధ్యక్షులు చింతిర్యాలా సుధీర్ , కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు, కోళ్లపూడి వరుణ్ , మద్దాలి రాము , బసవరాజు కాపుల శ్రీను , మహిళా కాంగ్రెస్ నాయకురాలు సరిత , హసీనా , వసీమ , కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు గర్నెపల్లి అశోక్ కుమార్, శీలం రామ్మోహన్ రెడ్డి, మైనారిటీ సెల్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు

## లోకనాథం - మరియమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం....



**21 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**ఆదివారం ఒంగోలు నగరంలో లోకనాథం మరియమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ప్రారంభించారు చిక్కాల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వారి తాత కామ్రేడ్. లోకనాథం నాయనమ్మ మరియమ్మ( టీచర్) జ్ఞాపకార్థం ఒంగోలు కబాడీపాలెం జంక్షన్ నందు చలివేంద్రాన్ని ప్రముఖ వ్యాపారవేత్త మండవ మురళీకృష్ణ ప్రారంభించారు. లోకనాథం మరియమ్మ చిత్రపటానికి పూలదండ వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ కామ్రేడ్ చిక్కాల లోకనాథం కమ్యూనిస్టు ఉద్యమంలో నాయకుడిగా పని చేసే వారిని పేదలకు భూములు పంపకంలో తాగునీటి విషయంలో ఉద్యమాలు చేశారని క పంగులూరు మండలం చందలూరు గ్రామంలో ఆయన జ్ఞాపకార్థం స్తూపం నిర్మించి ఆయనకు నివాళులర్పిస్తుంటారని తెలిపారు. వారికి తెలంగాణ ప్రాంతంలో చాలా భూమి ఉండేదని లోకనాథ్ గారి పేరు చెప్పుకొని పేదలు సాగు చేసుకుని జీవనోపాధి పొందే వారిని తెలిపారు. వారి జ్ఞాపకార్థం మనవడు కిరణ్ కుమార్ మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మహిళా విభాగం నాయకురాలు కోసూరి శ్రీదేవి వడ్డెంపూడి సుజాత. శ్రీనివాస్. రాయపాటి జగదీష్. ఒంగోలు గిత్త, లోకనదాం కుమారులు హరిబాబు. ప్రసాద్,మనమల్లు చిక్కాల సురేష్,శేఖర్, వారి కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని చలివేంద్రంలో మంచినీరు,మజ్జిగ పంపిణీ చేశారు.

## పోలవరం గ్రామం లో 10 కుటుంబాలు వైసీపీ పార్టీ లో చేరిక



**21ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి** ముండ్లమూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సన్నిబోయిన హనుమంతరావు, కొర్రపాటి అంజయ్య టిడిపి నుండి వైసీపీకి 10 కుటుంబాల ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసారు

## యాకోబును పరామర్శించిన వీడీసీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు..



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 21, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొరకొప్పు యాకోబు కాలుకు ఇటీవల గాయమైంది. ఈ నేపథ్యంలో ఆయన ఖమ్మం మమత హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకొన్నారు . ఈ విషయం తెలుసుకున్న గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు ఆదివారం ఖమ్మం వెళ్లి యాకోబు ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, మల్లిడి శేషయ్య, స్థానికులు అన్నారు

## బలరాం నాయక్ గారిని అధిక మెజార్టీతో గెలుపించండి

కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమల వెంకటేశ్వర్లు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 21,**అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా మహబుబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తు కి ఓటు వేసి గెలుపించవల్సిందిగా కోరుతూ ఇల్లందు మండలం లోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోనికి వచ్చిన వెంటనే అదించే పథకాలను వివరించి, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలుపించవల్సిందిగా కోరిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు



చీమల వెంకటేశ్వర్లు

## రేవంత్ రెడ్డి సభకు బయలుదేరిన మొగిలిపాక కాంగ్రెస్ కార్యకర్తలు.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామం నుండి దాదాపు 170 మంది కాంగ్రెస్ కార్యకర్తలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జరిగే రేవంత్ రెడ్డి మహాసభకు మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలనుసభకు తీసుకెళ్లిన్నారు.

## 170 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మొగిలిపాక గ్రామం నుండి రేవంత్ రెడ్డి సభకు బయలుదేరినరు.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామం నుండి దాదాపు 170 మంది కాంగ్రెస్ కార్యకర్తలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జరిగే రేవంత్ రెడ్డి మహాసభకు మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలనుసభకు తీసుకెళ్లిన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అభ్యాసక పరిచయ కార్యక్రమం...



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 21:**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అభ్యాసక సహాయ కేంద్రంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అభ్యాసక పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కోఆర్డినేటర్ బి వెంకటేశం మాట్లాడుతూ.. విద్యార్థులు యూనివర్సిటీ అందించే సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పరీక్షల విధానము ప్రాక్టికల్స్ మరియు ఆఫ్లైన్ ఆన్లైన్ తరగతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జగదీష్ ,సరిత ,మమత, వినోద ,రేవంత్ , ఉపేంద్ర,జానీ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ మాత్రమే




**21ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)**
రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం మాత్రమే అని ఒంగోలు వైసీపీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసులు రెడ్డి అన్నారు ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 50వ డివిజన్ లో మాజీ మంత్రివర్యులు మరియు ఒంగోలు శాసనసభ్యులు శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి మన ఒంగోలు మన వాసన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ లోని నాయకులు కార్యకర్తలు వాసన్న అభిమానులు ఘన స్వాగతం పలికారు అనంతరం వాసన్న ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ఇప్పుడు వారికి డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగవలసిన పని గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు ఆ మిగిలిన పనులను పూర్తి చేయటానికి నాకు మరో అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా గౌరవనీయులైన మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి నవరత్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వాసన్న మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి 5 ఏళ్లలో జనరంజక పాలన అందించారని కొనియాడారు. గ్రామ సచివాలయం వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్ సి పి మాత్రమే అని అన్నారు%ౌ%సంక్షేమం మరియు అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తుందని తెలిపారు. ఒంగోలులో ఐదేళ్లు ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఎన్నో అడ్డంకులు ఎదురైనా టిడిపి నేతలు ఎన్నో కుట్రలు పన్నినా నగరంలో 25వేల ఇళ్ల పట్టాలు అందించామని తెలిపారు. 2024లో గెలిచిన తర్వాత 25 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామని భరోసా కల్పించారు.

## టీడీపీ అభ్యర్థిలకి బీ ఫారంలు అందజేత



**21ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)**రాష్టములో టీడీపీ అభ్యర్థులకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బీ ఫారం లను అందించారు ఉండవల్లి లో టీడీపీ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నివాసం లో అసెంబ్లీ అభ్యర్థులు శ్రీ దామచర్ల జనార్దన్ , ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ,శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి , శ్రీ కందుల నారాయణ రెడ్డి శ్రీ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి , శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి , శ్రీమతి డా.గొట్టిపాటి లక్ష్మి , శ్రీ గూడూరు ఏరిక్షన్ బాబు కి బి-ఫారం అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా అభ్యర్థులు అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు .

## టీడీపీ పార్టీ నుండి వైసీపీ పార్టీలోకి వలసలు



**21 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )**టీడీపీ పార్టీ నుండి వైసీపీ పార్టీ లోకివలసలు వస్తున్నారని దర్శి వైసీపీ ఎం యల్ ఎ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు ముండ్లమూరు మండలం బృందావనం టి.డి.పి కి చెందిన 10 కుటుంబాల ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి వస్తున్న సందర్భంగా దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వారికి కండువాలు .పార్టీ లోకి ఆహ్వానించారు వైసీపీ లో చేరిన వారు చిరుగూరి కొండయ్య, దావీదు,యేసుదాసు, బూదాల సునీల్,గూడూరి సంజీవ్, కోనంకి ఆరోనూ తదితరులు పాల్గొన్నారు



**సీకే న్యూస్ :**ముండ్లమూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సన్నిబోయిన హనుమంతరావు, కొర్రపాటి అంజయ్య టిడిపి నుండి వైసీపీకి 10 కుటుంబాల ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారు

# ఎంపీ ఎన్నికల తర్వాత బి ఆర్ఎస్ ఖాళీ అవుతుంది





- 10 సంవత్సరాలలో దేశానికి మోడీ చేసింది ఏమీ లేదు
- కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి రాహుల్ గాంధీనే
- భారీగా హాజరైన కార్యకర్తలు అభిమానులు
- పటిష్ట భద్రత నడుమ సన్నాహక సభ
- హుజూర్ నగర్ ,కోదాడ నియోజక వర్గాలను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- కష్టపడ్డ వారికి పార్టీలో గుర్తింపు ఉంటుంది
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 21** ఎంపీ ఎన్నికల తర్వాత టిఆర్ఎస్ ఖాళీ అవుతుందని 10 సంవత్సరాలలో దేశానికి మోడీ చేసింది ఏమీ లేదని హుజూర్నగర్ కోదాడ నియోజక వర్గాలను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ రెండు నియోజకవర్గాల ఓటర్లు నా కుటుంబ సభ్యులని వారి కోసం మేము ఎల్లవేళలా నిరంతరం పనిచేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

సూర్యపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణములో రాజీవ్ ప్రాంగణంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నల్గొండ పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి నీటిపారుదల మరియు,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీమంత్రి కుందూరు జానా రెడ్డి,కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో

మంత్రి ఉత్తమ్ రెడ్డి మాట్లాడుతూ

గత ప్రభుత్వం లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ,కార్యకర్తలను బి ఆర్ఎస్ నాయకులు ఇబ్బందులకు గురిచేసిన ధైర్యంగా మన కార్యకర్తలు నిలబడిన్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని

భారతదేశం యొక్క దశ,దిశ ను నిర్ణయించే ఎన్నికలు నేడు జరగబోతున్నాయని ఎన్నికలు జరిగిన తర్వాత

బరాస పార్టీ అడ్రస్ లేకుండా పోతుందనీ

104 సీట్ల నుంచి 39 సీట్లు బారసకు ఇప్పుడు వచ్చినాయి

ఎంపీ ఎన్నికల తరువాత బారస పార్టీకి చెందిన 25 మంది ఎమ్మెల్యే లు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని

ప్రతి భూతు నుంచి వచ్చే ఓట్లు ను నేను స్వయంగా పర్యవేసిస్తానని

ఎంపీ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి కి దేశంలోని అత్యదిక మెజారిటీ రావాలని ఆ దిశగా మీరందరూ పనిచేయాలని కోరుతున్నానని

సీపీఐ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నందుకు వారికి ఈ వేదిక మీద నుండి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని

మొన్న జరిగిన సమావేశంలో బీజేపీ ప్రభుత్వం 145 మంది ఎంపీ లను సెస్పెండ్ చేశారు.

కేంద్రంలో మరొకసారి బీజేపీ వస్తే భారతదేశం ప్రమాదంలో పడుతుందని

తొలి విడత జరిగిన పోలింగ్ లో స్పష్టమైన మెజారిటీ వస్తుందని

ఇండియా కూటమిలో రాహుల్ జూన్ 9 న ప్రధానిగా ఎన్నిక కాబోతున్నాడని

బారస,బీజేపీ ఎంపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవని

రైల్వే,రహదారులపై పార్లమెంట్ లో నావంతుగా కృషి చేసానని

బరాస,బీజేపీ పార్టీ లను తప్ప అన్ని సంఘాలను మద్దతు కోరుతున్నమని అన్నారు.

మాజీ మంత్రి జానారెడ్డి

మాట్లాడుతూ మోదీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టలేదని మోడీ మతతత్వ రాజకీయాలు చేస్తున్నాడని కేసీఆర్ 10 సంవత్సరములు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేశాడని 10 సంవత్సరాలలో ఇల్లు రుణమాఫీ చేయక ప్రజలను పరిచవేతకు గురి చేసాడని ప్రజాసంఘాలను ప్రతిపక్ష నాయకులు అనిసి వేయడానికి కృషి చేశాడని మా పదవులను త్యాగము చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు కృషి చేశామని నాగార్జునసాగర్ ద్వారా నీళ్లు వచ్చి 60 సంవత్సరాలలో పంటలు పండడానికి కారణం కాంగ్రెస్ పార్టీ పని చేసిందని కేసీఆర్ ఉన్నప్పుడే పంట హాలిడే ప్రకటించిన దానిని గుర్తు చేస్తున్నానని మేము ఇచ్చిన హామీలను త్వరలో నే నెరవేస్తామని పంటకు గిట్టుబాటు ధరను చట్టం ద్వారా అమలు చేస్తామని ఐదు లక్షల రూపాయలతో ఇంట్ల ఇండ్లను నిర్మిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేస్తున్నామని నల్లగొండ జిల్లాకు చాలా చరిత్ర ఉన్నదని నేను చేయాల్సి మిగిలిపోయిన పనులను నా తనయుల ద్వారా నెరవేరుస్తానని ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో నా కుమారున్ని గెలిపించాలని ఈ సభా వేదికగా వేడుకుంటున్నానని అన్నారు.

ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడికో వెళ్లిన కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి మధ్య పోటీ ఉందని ఎంపీ అభ్యర్థిగా నేను నిలబడటం అదృష్టంగా భావిస్తున్నానని ఈ 20 రోజులు మన మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకువెళ్లాలని హుజూర్నగర్ నియోజకవర్గమును నుండి లక్ష మెజార్టీ రావడం పెద్ద లెక్క కాదని అది మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతుందని 24వ తారీఖున నామినేషన్ వేస్తున్నానని మీరందరూ భారీగా తరలిరావాలని ఎంపీగా గెలిచిన తర్వాత అందుబాటులో ఉండి అభివృద్ధి కోసం పోటీ పడతానని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మిర్యాలగూడ శాసనసభ్యులు బిఎల్ఆర్ పూనం నేని సాంబశివరావు కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చంద్రావు జడ్పిటిసిలు ఎంపీపీలు మార్కెట్ కమిటీ చైర్మన్ లు మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు పి ఎస్ సి ఎస్ చైర్మన్లు సర్పంచులు ఎంపీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు బూత్ కమిటీ ఇన్చార్జిలు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## ఇంటింటి ప్రచారం నిర్వహించిన భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

- పార్లమెంటు ప్రజలకు న్యాయం చేస్తాను
- ఎంపీగా గెలిస్తే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తా
- రానున్న రోజుల్లో నాగర్ కర్నూల్ ప్రజలను అభివృద్ధి మార్గంలో తీసుకెళ్తా
- నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్





**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఆదివారం స్థానిక భారాస పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాగర్ కర్నూల్ నుంచి గతంలో గెలిచిన ఎంపీలందరూ ఈ ప్రాంతంలో దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలను తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను,గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న లోక్ సభ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నన్ను ఎంపీగా గెలిపించండి రానున్న రోజుల్లో నేను మిమ్మల్ని ఆదుకుంటాను మరియు అభివృద్ధి వైపు తీసుకెళ్తాను అంటూ ఆయన ఈ ప్రచార కార్యక్రమంలో ప్రతి ఓటరును ఓటు అడిగి వారితో మాట్లాడడం జరిగింది ఈ ప్రచార కార్యక్రమంలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు, జెడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్,ఎంపీపీ ఉమా రాజేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గున్ రెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కాటం జమ్ములయ్య,మండల అధ్యక్షులు పోతుల వెంకటేష్, పసుపుల రాజు, కృష్ణ ప్రసాద్, కారంగి బ్రహ్మయ్య, పరుమాళ్ళ ప్రకాష్ ,విష్ణు తేజ పలువురు భారాస నాయకులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రోడ్ షో తో ప్రయాణికుల పాట్లు



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 21:** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి భువనగిరి లో నిర్వహించిన రోడ్ షో తో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సుమారు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఆర్టీసీ బస్సులు భువనగిరి బస్ స్టేషన్ లోకి రాక పోవడంతో గంటల తరబడి ప్రయాణికులు, పసి పిల్లలతో భువనగిరి బస్ స్టేషన్ లో వేచి ఉండాల్సి వచ్చింది. ఆదివారం సెలవు దినం కావడం, పెళ్ళిళ్ళు ఉండడం తో ప్రయాణికుల గమ్యస్థానాలకు చేరడానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యమంత్రి రోడ్ షో ప్రచారం కోసం ప్రజలను తరలించిన ప్రైవేటు వాహనాలు , కార్లు, ఇతర వాహనాలు భువనగిరి బస్ స్టేషన్లో నిలిపి, ప్రైవేటు పార్కింగ్ గా మార్చి వేసారు. దీంతో అటు నల్లగొండ నుండి వచ్చే వాహనాలు బైపాస్ వద్ద నిలిపివేయడం, నల్గొండ కు వెళ్ళాల్సిన ప్రయాణికులు ఆటోల ద్వారా బైపాస్ వరకు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. హైదరాబాద్, వరంగల్ వెళ్ళే ప్రయాణికులు కూడా గంటల తరబడి భువనగిరి బస్ స్టేషన్ లో వేచి ఉండాల్సి వచ్చింది. ఏది ఏమైనా ముఖ్యమంత్రి రోడ్ షో ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. జిల్లా పోలీస్ అధికారులు, ఆర్టీసీ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రయాణికులు ఆరోపించారు. కేవలం ఒక్క నల్గొండ రూట్ ఆర్టీసీ ప్రయాణికులకు కేటాయిస్తే సమస్య ఉండేది కాదని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ అన్నారు. ముఖ్యమంత్రి ప్రచార సభ ఎవ్వరికీ ఇబ్బంది కలుగకుండా నిర్వహిస్తే బాగుండేదని ఆయన అన్నారు. అధికారుల సమన్వయ లోపంతోనే సమస్యలు ఏర్పడ్డాయని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు.

## టీజేయు ఆధ్వర్యంలో సాక్షి విలేఖరి జహంగీర్ జన్మదిన వేడుకలు



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అక్రిడేషన్ కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు మోత్కూర్ సాక్షి విలేఖరి వెలిమినేటి జహంగీర్ జన్మదిన సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్(టి జె యు ) జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ వారి నివాసానికి వెళ్లి పూల మాల వేసి,శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చేపూరి అనిల్, సిరిపురందశరథ , సూరారపు నరేష్, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి సభకు బయలుదేరిన దుపెల్లి కాంగ్రెస్ . కార్యకర్తలు.



**సి కె న్యూస్ వలిగొండమండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 21.** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి భువనగిరి బయలుదేరిన దుప్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ శాఖ అధ్యక్షుడు బీసు వెంకటయ్య యూత్ అధ్యక్షుడు పలుసంస్వామి గౌడ్ దేశపాక పాపయ్య యాస నర్సిరెడ్డి పల్సం నరసయ్య విజయ్ కుమార్ ఎర్ర నరసింహ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలను దుపెల్లి గ్రామం నుండి రేవంత్ రెడ్డి సభకు తీసుకెళ్లిన యూత్ అధ్యక్షులు పలుసం స్వామి గౌడ్.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పెల్లి గ్రామం నుండి దాదాపు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జరిగే రేవంత్ రెడ్డి మహాసభకు తరలించిన యూత్ అధ్యక్షులు పలుసం స్వామి గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలనుసభకు తీసుకెళ్లిన్నారు. ఈ సభలో తుంగతుర్తి నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ బాలలక్ష్మీ మేడం ను కలుసుకున్నారు.

## హుజూర్ నగర్ లో ఈదురు గాలుల భీభత్సం

- విరిగి పడిన చెట్లు కరెంట్ స్తంబాలు
- ధ్వంశమైన ఇంటి సామాగ్రి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 21:** హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈదురు గాలులతో కొద్ది పాటి వర్షంతో ప్రకృతి బీభత్సం సృష్టించడంతో విపరీతమైన గాలికి చెట్లు విరిగిపడి కరెంటు స్తంభాలు నేలమట్టం అయ్యాయి ఓ ఇంట్లో సామాగ్రి మొత్తం పడ వడం జరిగింది నగరంలో కొంద కరెంట్ కు అంతరాయం కూడా కలిగింది.దానివల్ల విద్యుత్ అధికారులు నేడు హుజూర్ నగర్ టౌన్ లో ఫీడర్లో లైన్ కు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించుట కొరకు రెడ్డి బజార్ లింగగిరి రోడ్ శ్రీనగర్ కాలనీ ఎన్ఎస్పి క్యాంప్ సాయిబాబా ధియేటర్లు గాంధీ పార్క్ ఏరియాలలో ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగ దారులు ప్రజలు సహకరించాలని అధికారులు తెలిపారు.

## రాష్ట్ర భవ్యషత్ బాగుండాలంటే చంద్రబాబు సీఎం కావాలి

**టీడీపీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్**

**21ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లాప్రతినిధి(పెంచలయ్య)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుండాలంటే మళ్ళీ సీఎంగా చంద్రబాబు రావాలని దామచర్ల జనార్దన్ అన్నారు ఆదివారం జనం కోసం జనార్ధన్ కార్యక్రమం లో ఒంగోలు నగరంలోని 12వ(మరాఠిపాలెం) డివిజన్ నందు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం లో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ మరియు షేక్ రియాజ్ ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు,డివిజన్ లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు.చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు.ఈ కార్యక్రమం లో కొఠారి నాగేశ్వరావు, షేక్ కపిల్ బాషా,కామేపల్లి శ్రీనివాసరావు,బండారు మాధన్,డివిజన్ అధ్యక్షులు కాకా శ్రీను,కార్పొరేటర్ అంబూరి శ్రీను, నందూరి చంద్ర, షేక్ సిద్దిక్,షేక్ జాఖిర్,బొల్లినేని వాసు,టీడీపీ,జనసేన ,బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# ఫ్యామిలీ స్టార్గా మెరిసిన రౌడీ స్టార్!





మిమీ చక్రవర్తి యొక్క స్టైలిష్ ఫోటోలు: ఎ ట్రెండింగ్ డిలైట్!

విజయ్ దేవరకొండ హీరోగా పరశురామ్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా "ది ఫ్యామిలీ స్టార్". 'గీత గోవిందం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్ వచ్చిన మూవీ ఇది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. ప్రమోషనల్ కంటెంట్ తో, అగ్రెసివ్ ప్రచార కార్యక్రమాలతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ సినిమా, భారీ అంచనాలతో శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే తొలి ఆట నుంచే ఈ చిత్రానికి మిశ్రమ స్పందన లభించింది. మిడిల్ క్లాస్ ఫ్యామిలీలకు వెన్నెముకగా నిలుస్తూ, వారి ఉన్నతి కోసం పాటు పడే ప్రతి ఒక్కరూ ఫ్యామిలీ స్టార్లే అనే పాయింట్ తో 'ది ఫ్యామిలీ స్టార్' చిత్రాన్ని రూపొందించారు. ఫ్యామిలీ కోసం ఎంత దూరమైనా వెళ్లే గోవర్ధన్ అనే యువకుడు.. తనతో పాటు తన కుటుంబాన్ని అర్థం చేసుకున్న ఇందు అనే అమ్మాయి కోసం ఏం చేశాడు? మధ్యలో వచ్చిన అపార్థాలు ఎలాంటి సంఘర్షణకి కారణమయ్యాయి? అనేది ఈ సినిమాలో కీలకం. కుటుంబ వ్యవస్థ గొప్పదనాన్ని చాటి చెప్పాలనుకున్న దర్శకుడు.. ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయారని ఆడియన్స్ అభిప్రాయ పడుతున్నారు. ఫస్టాఫ్ వరకూ బాగానే ఉన్నప్పటికీ, సెకండాఫ్ లో కథ పూర్తిగా గాడి తప్పిందని అంటున్నారు. కీలకమైన ద్వితీయార్థం విషయంలో జాగ్రత్తలు తీసుకొని ఉంటే బ్లాక్ బస్టర్ అయ్యుండేదని కామెంట్లు చేస్తున్నారు. 'ఫ్యామిలీ స్టార్' సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చినప్పటికీ, విజయ్ దేవరకొండ పెర్ఫార్మన్స్ కు మంచి మార్కులు పడుతున్నాయి. కుటుంబ బాధ్యతల్ని నెత్తిన వేసుకుని కష్టపడే మిడిల్ క్లాస్ యువకుడి పాత్రలో అతను ఒదిగిపోయాడు. రౌడీ బాయ్ ఇమేజ్ ఉన్న విజయ్.. గోవర్ధన్ లాంటి మధ్య తరగతి యువకుడి పాత్రలో మెప్పించగలిగాడు. ఫ్యామిలీ మ్యాన్ గా విజయ్ లుక్ బాగుంది. పాత్రకి తగ్గట్టుగా కనిపిస్తూనే, మరోవైపు స్టైలిష్గానూ తన మార్క్ని ప్రదర్శించాడు. చాలా వరకు సినిమాని తన భుజాల మీద మోశాడు. తన వరకూ పూర్తి న్యాయం చేసినప్పటికీ, పూర్తిగా కథ గాడి తప్పడంతో సినిమాను రక్షించలేకపోయాడని అంటున్నారు. ఏదేమైనా 'ఫ్యామిలీ స్టార్' సినిమా వరకూ విజయ్ దేవరకొండ పెట్టిన సిన్సియర్ ఎఫర్ట్స్ ను మెచ్చుకోవాలి. ఇక ఈ మూవీ టాక్, రివ్యూలు ఎలా ఉన్నా.. ఫస్ట్ వీకెండ్ లో మంచి ఓపెనింగ్స్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే కాలేజీలు, స్కూల్స్ కి హాలిడేస్ స్టార్ట్ అయ్యాయి కాబట్టి, ఫ్యామిలీ ఆడియన్స్ - స్టూడెంట్స్ థియేటర్లకు వస్తారని ఆశిస్తున్నారు. మరి విజయ్ ఈ సినిమాని ఎక్కడ దాకా తీసుకెళ్లగలుగుతాడు? రాబోయే రెండు మూడు రోజుల్లో బాక్సాఫీస్ వద్ద ఏం జరుగుతుందో చూడాలి.



హెబ్బా పటేల్ నెయిల్స్ ఆరెంజ్ చీర లుక్

# బాలీవుడ్.. మనోళ్ళు కాస్త జాగ్రత్తగా ఉండాల్సిందే..



బాలీవుడ్ లో సౌత్ ఇండియన్ స్టార్స్ సక్సెస్ అయ్యింది చాలా తక్కువే. మాధవన్ మాత్రమే సౌత్ నుంచి వెళ్లి బాలీవుడ్ లో కూడా తనకంటూ ఒక ఇమేజ్ క్రియేట్ చేసుకోగలిగాడు. సూపర్ స్టార్ రజినీకాంత్ బాలీవుడ్ లో సినిమాలు చేసినా ఆశించిన గుర్తింపుని సొంతం చేసుకోలేదు. అలాగే కమల్ హాసన్, మెగాస్టార్ చిరంజీవి, కింగ్ నాగార్జున లాంటి స్టార్ యాక్టర్స్ సౌత్ లో గొప్ప నటులుగా ఉన్న బాలీవుడ్ సినిమాలలో మాత్రం తేలిపోయారు. అయితే సౌత్ దర్శకులతో పాన్ ఇండియా సినిమాలతో ఈ మధ్య సౌత్ ఇండియన్ స్టార్స్ నార్త్ ఇండియాలో కూడా మంచి ఇమేజ్ తెచ్చుకుంటున్నారు. దీంతో బాలీవుడ్ దర్శకులు సౌత్ స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ లతో సినిమాలు చేయడానికి ముందుకొస్తున్నారు. అయితే బాలీవుడ్ అనే ఇమేజ్ కోసం మన హీరోలు అక్కడి దర్శకులతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయితే సౌత్ హీరోలని అక్కడి దర్శకులు సరైన విధంగా ప్రెజెంట్ చేయరనే అభిప్రాయం ఉంది.

గతంలో రామ్ చరణ్ హిందీలో జంజీర్ అనే మూవీ చేశాడు. ఆ సినిమా ఎంత పెద్ద డిజాస్టర్ అయ్యిందో అందరికి తెలిసిందే. రామ్ చరణ్ పెర్ఫార్మెన్స్ ని కూడా బాలీవుడ్ ఆడియన్స్ దారుణంగా ట్రోల్ చేశారు. అలాగే ఓం రౌత్ దర్శకత్వంలో ప్రభాస్ లీడ్ రోల్ లో వచ్చిన ఆదిపురుష్ ఎంత దారుణంగా ఫెయిల్ అయ్యిందో అందరూ చూసారు. ఆ సినిమాలో ప్రభాస్ బ్యాడ్ పెర్ఫార్మెన్స్ తో ట్రోల్ మెటీరియల్ గా మారిపోయాడు.

బాహుబలి సిరీస్ తో అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో మెప్పించిన ప్రభాస్ ని ఓం రౌత్ దారుణంగా ప్రెజెంట్ చేశాడు. సౌత్ బెస్ట్ యాక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్న పృథ్వీరాజ్ సుకుమారన్ సలార్, ఆడుజీవితం సినిమాలలో ఎలాంటి పెర్ఫార్మెన్స్ ఇచ్చాడో అందరికి తెలిసిందే. తాజాగా హిందీలో రిలీజ్ అయిన బడే మియాన్ చోటే మియాన్ సినిమాలో పృథ్వీరాజ్ విలన్ గా నటించాడు. అయితే ఈ సినిమాలో అతను చాలా బ్యాడ్ పెర్ఫార్మెన్స్ చేసాడని టాక్ వినిపిస్తోంది. దర్శకుడు పృథ్వీరాజ్ క్యారెక్టర్ ని దారుణంగా ప్రజెంట్ చేసాడనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ వార్ 2 సినిమాతో బాలీవుడ్ లోకి వెళ్తున్నాడు. ఎన్టీఆర్ పెర్ఫార్మెన్ ఏ రేంజ్ లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అయితే బాలీవుడ్ దర్శకులు సౌత్ హీరోలని రిప్రజెంట్ చేసే విషయంలో ఓవర్ గా వెళతారో లేదంటే అంతగా శ్రద్ధ పెట్టారో కానీ క్యారెక్టర్స్ మాత్రం క్లిక్ కావనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తారక్ ఈ విషయంలో కాస్తా జాగ్రత్త పడాలని ఆయన అభిమానులు కోరుతున్నారు. అలాగే సినీ విశ్లేషకులు కూడా సలహాలు ఇస్తున్నారు. కంటెంట్ విషయంలో జాగ్రత్త తీసుకుంటే సౌత్ హీరోలు బాలీవుడ్ స్టార్స్ ని సైతం బీట్ చేసేస్తారని సౌత్ సినీ అభిమానులు అంటున్నారు.